GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 270 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : మే 21-2024 | పేజీలు : 3

## తెలుగు మహిళకు అమెరికాలో అరుదైన గౌరవం..

- శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా నియామకం

**టి మీడియా, మే 20,కాలిఫోర్నియా:**



ఏపీలోని విజయవాడకు చెందిన జయ బాదిగకు అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా ఆమె నియమితులయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా జయ నిలిచారు. 2022 నుంచి ఇదే కోర్టులో కమీషనర్‌గా కొనసాగుతున్న ఆమె..హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆమె బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తి చేశారు. 10 ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్‌లో కొనసాగుతున్నారు. అలాగే మెక్‌జార్జ్ స్కూల్ ఆఫ్ లాలో సహాయక అధ్యాపకురాలిగాను పని చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం...

- వాహనం లోయలోపడి 17 మంది మృతి

**టి మీడియా, మే 20,ఛత్తీస్‌గఢ్ :**

లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కవర్ధా ప్రాంతంలో ఓ లోయలో వాహనం బోల్తాపడి 17 మంది మృతి చెందారు. 8 మందికి గాయాలయ్యాయి. మృతుల్లో 14 మంది మహిళలు ఉన్నట్లుగా తెలుస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా కురు గ్రామానికి చెందిన బైగా ట్రైబల్ కమ్యూనిటీకి వారిగా గుర్తించారు. బైగా కమ్యూనిటీ ఎక్కువగా బీడీలు చేస్తుంది. బీడీ ఆకు కోసం వీరు అడవులకు వెళుతుంటారు. ఆకులు ఏరిన తర్వాత వారిని పికప్ వాహనం వెనక్కి తీసుకువస్తోన్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీ..

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


### కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**టీ మీడియా, మే20, హైదరాబాద్ బ్యూరో:**

జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీని ఆహ్వానించాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది.సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

### వడ్లకు రూ.500 బోనస్...

రాష్ట్ర అవతరణ వేడుకలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ధాన్యం సేకరణ బాధ్యతలను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులకు నష్టం వాటిల్లకుండా చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.



### ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగానే చర్యలు..

అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నడపాలని నిర్ణయించాం. కాళేశ్వరం ప్రాజెక్టు మరమత్తులపై కూడా క్యాబినెట్ సమావేశంలో చర్చించారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర రిపోర్టుపై చర్చించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్డఎస్ఏ సూచనలకు అనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. వర్షాకాలంలో గేట్లు తెరిచి ఉంచాలని.. ఒక్క చుక్క నీరు కూడా నిల్వ ఉండకూడదని ఎన్డీఎస్ఏ సూచించిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

### భేటీలో నిర్ణయాలు..

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయం,ఎంఎస్పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం,రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం,సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్,నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు,ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణకు రూ.600 కోట్లు కేటాయింపు,అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ,కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు చేయాలని నిర్ణయం,మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం.



## 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్

- ఓటింగ్‌లో పాల్గొన్న సినీ, రాజకీయ ప్రముఖులు..

**టి మీడియా, మే 20,ఢిల్లీ :**


దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేథీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. “ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు స్థానాలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం ఇచ్చారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా 3లో

## ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంకు మూడేళ్లు

- అభివృద్ధి నమూనాలో కొత్త పుంతలు
- కేరళ సిఎం పినరయి విజయన్

**టి మీడియా, మే 20,తిరువనంతపురం :**




అధికారంలోకి వచ్చిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకుంటున్నట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ముఖ్యమంత్రి షేర్ చేసిన ఫేస్‌బుక్ పోస్ట్‌లో%ా% 'గత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అమలు చేసిన సమగ్రాభివృద్ధి, సమగ్ర ప్రజల అభివృద్ధి నమూనాను ఈ కాలంలో ప్రభుత్వం మరింత శక్తితో ముందుకు తీసుకెళ్లగలిగింది. మేనిఫెస్టోలోని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కొత్త ప్రాజెక్టులు చేపడుతూ కేరళ అభివృద్ధి నమూనా కొత్త పుంతలు తొక్కుతున్నదని' ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సాంఘిక సంక్షేమం, ఆర్థికాభివృద్ధిని సమప్రాధాన్యతతో అమలు చేస్తున్న కేరళ జాతీయ స్థాయిలో ఎన్నో గుర్తింపులు పొందింది. ప్రభుత్వ విద్య, ఆరోగ్యం సహా ప్రాథమిక రంగాలు మరింత బలోపేతం అయ్యాయి. ఐటీలో పెట్టుబడులు రావడంతో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చి స్టార్టప్ రంగానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. ఉపాధి హామీ పథకం, సామాజిక భద్రత పింఛన్లు, కారుణ్య బీమా సహా ప్రజా సంక్షేమ పథకాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచారు. కొచ్చి వాటర్ మెట్రో అభివృద్ధి, పారిశ్రామిక రంగంలో జాతీయ రహదారుల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. మతతత్వం, మతోన్మాదం అనేక ప్రాంతాల్లో పైచేయి సాధించినప్పుడు.. కేరళలో ప్రజాస్వామ్యం, మత సామరస్యం మరియు మానవత్వం యొక్క గొప్పతనాన్ని నిలబెట్టి ఇతరులకు ఆదర్శంగా నిలిచాము. వీటన్నింటిని సాధ్యమయ్యేలా ప్రజలు ఇస్తున్న మద్దతు ప్రభుత్వానికి శక్తిని, చైతన్యాన్ని ఇస్తుంది. ప్రభుత్వం, ప్రజలు పరస్పరం చేయి చేయి కలపడం వల్లనే సంక్షోభం సృష్టించేందుకు ప్రయత్నించినా ముందుకు సాగుతున్నామని' సిఎం విజయన్ పేర్కొన్నారు. ఈ మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ హితం కోసం ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు.

## అడుగంటిన బొగ్గు నిల్వలు

- రెండు రోజులకు కూడా సరిపోని పరిస్థితి
- అధిక ధరకు ప్రైవేట్ విద్యుత్ కొనుగోలు

**టి మీడియా, మే 20,అమరావతి బ్యూరో :**



రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పరిస్థితి దినదినగండంగా మారింది. ప్లాంట్లకు ఒక్కరోజు బొగ్గు ఆగినా అక్కడ విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉండగా, రాష్ట్రంలో ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు అడుగంటాయి. ఏపిజెన్‌కో ఆధ్వర్యంలో మూడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో ఒక్క దానిలో కూడా రెండు రోజులకు సరిపడ బొగ్గు నిల్వలు కూడా లేని పరిస్థితి. శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంట్‌లో ఒక్కరోజుకు కూడా సరిపడ నిల్వలు లేవు. బొగ్గు అందుబాటులో లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తిని తగ్గించాల్సిన పరిస్థితి నెలకొంది. దామోదరం సంజీవయ్య ప్లాంట్ నడవాలంటే రోజుకు సరాసరి 29 వేల మెట్రిక్ టన్నుల (ఎంటి) బొగ్గు అవసరంగా కాగా, ప్రస్తుతం అక్కడ 25,003 ఎంటిలు మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో రోజుకు 22,458 ఎంటిల బొగ్గుతోనే ప్లాంట్‌ను నడుపుతున్నారు. విజయవాడ ప్లాంట్ రోజువారీ నడిచేందుకు 41,500 ఎంటిల బొగ్గు అవసరం. ఇక్కడ 53,487 ఎంటిలు మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో 29,689 ఎంటిలతో నడుపుతున్నారు. రాయలసీమ థర్మల్ ప్లాంట్ రోజువారీ నడిచేందుకు 21 వేల ఎంటిల బొగ్గు అవసరం. ఇక్కడ 30,309 ఎంటిలు మాత్రమే అందుబాటులో ఉండటంతో 20,897 ఎంటిల బొగ్గుతోనే ప్లాంట్‌ను నడుపుతున్నారు.

రాష్ట్రంలో వాతావరణం మార్పులతో విద్యుత్ వినియోగం తగ్గింది. అయినా ప్రైవేట్ నుంచి అధిక ధరకు విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. యూనిట్‌కు సరాసరి రూ.8.237 పెట్టి సంస్థలు కొంటున్నాయి. శనివారం 21.290 ఎంయుల విద్యుత్‌ను రూ.17.537 కోట్లతో పంపిణీ సంస్థలు కొనుగోలు చేశాయి. శుక్రవారం రూ.8.433లతో 21.324 ఎంయులను రూ.17.983 కోట్లతో ప్రైవేట్ నుంచి తీసుకున్నాయి. వినియోగం తగ్గిన రోజుల్లో కూడా అధిక ధరకు కొనుగోలు చేయడం గమనార్హం. రాష్ట్రంలో రెండు వారాల నుంచి వాతావరణం చల్లగా ఉండటం, కొన్నిచోట్ల వర్షాలు పడటంతో రోజువారీ విద్యుత్ డిమాండ్ పడిపోయింది. మేలో రోజువారీ డిమాండ్ సాధారణంగా 240 మిలియన్ యూనిట్లు (ఎంయు)లకు పైనే ఉంటుంది. ఈ నెల 6వ తేదీన 255.8 ఎంయుల డిమాండ్ నమోదైంది. ఆ మరుసటి రోజు నుంచి విద్యుత్ వినియోగం పడిపోయింది. గడిచిన రెండు వారాల్లో 15వ తేదీ మాత్రమే 226.236 ఎంయుల డిమాండ్ నమోదైంది. గతేడాది మే 18వ తేదీన విద్యుత్ డిమాండ్ 251 ఎంయులు నమోదవ్వగా, ఈ ఏడాది అదే రోజు (శనివారం) 210.35 ఎంయులు మాత్రమే నమోదైంది.



## విద్యావంతులు మేల్కొనండి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**టీ మీడియా, మే 20,ఇల్లందు:**

పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపు ఇచ్చారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్. విద్యావంతులు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారని హెచ్చరించారు.ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో నేడు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా కెటిఆర్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై రేవంత్ సర్కార్ పచ్చి అబద్దాలాడుతున్నారని మండిపడ్డారు. పెళ్లి కాలేదంట.. సంసారం అయిపోయి పిల్లలు పుట్టింద్రంటా అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు.మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నాడు. ఒక ఉద్యోగం ఇవ్వాలంటే నోటిఫికేషన్, పరీక్ష, ఇంటర్వ్యూ జరిగిన తర్వాత నియామకం పత్రం ఇవ్వాలి. మరి రేవంత్ వచ్చిన తర్వాత ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారు..? ఒక్కంటే ఒక్కటి కూడా ఇవ్వలేదు. 30 వేల ఉద్యోగాలు ఎక్కడి నుంచి వచ్చాయంటే బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చేశాను అంటున్నాడు. మరోసారి నిరుద్యోగులను పిచ్చొళ్లను చేయడానికి నోటికొచ్చినట్టు వాగుతున్నాడు. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం.. నియామక పత్రాలు ఇచ్చింది మాత్రమే రేవంత్ రెడ్డి. ఈ సీఎంకు బుద్ధి చెప్పాలంటే, 2 లక్షల ఉద్యోగాల హామీ

మిగతా 3 లో

## లోక్ సభ ఎన్నికల ఫలితాలు..

- ఇద్దరు మంత్రుల రాజకీయ భవిష్యత్తు

**టి మీడియా, మే 20,కరీంనగర్ బ్యూరో:**



కరీంనగర్ , పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై అసక్తి నెలకొంది. ఈ రెండు నియోజకవర్గాలకు ఇద్దరూ మంత్రులు ఇంచార్జీ బాధ్యతను తీసుకున్నారు. ఎన్నికల ప్రచారం అంతా కూడా వారి చుట్టూనే తిరిగింది. అ ఇద్దరు మంత్రులు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం. కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల బాధ్యతలు కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంటు స్థానం బాధ్యతలను మరో సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు పర్యవేక్షించారు. ఈ రెండు సెగ్మెంట్?లలో కాంగ్రెస్?కు గట్టి పట్టు ఉంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో నాలుగు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. అదే విధంగా పెద్దపల్లి ఎంపి స్థానంలో ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతే కాకుండా ఈ ఇద్దరు నేతలకు ఈ పార్లమెంట్ సెగ్మెంట్?లలో గట్టి పట్టుఉంది. పొన్నం ప్రభాకర్ వెలిచాల రాజేందర్ రావుకు టికెట్ ఇప్పించుకొని పూర్తిగా ప్రచార బాధ్యతలు తీసుకున్నారు. అంతే కాకుండా ఇటు బిజేపి, అటూ బీఆర్ఎస్?పైన తీవ్రమైన విమర్శలు చేస్తూ ప్రచార స్పీడును పెంచారు. క్యాడర్?లో ఉత్సహాన్ని నింపారు. పోలింగ్ సరళి తమకే అనుకూలంగా ఉందంటూ కాంగ్రెస్ నేతలలో ధీమా కనబడింది. ముఖ్యంగా లక్ష మెజారిటీతో విజయం సాధిస్తామని ఎన్నికల అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. పెద్దపల్లి లో కూడ మంత్రి శ్రీధర్ బాబే ప్రచార బాధ్యతను తీసుకున్నారు. వంశీకృష్ణకు టికెట్ ఇప్పించే విషయం నుండి పోలింగ్ అయిపోయే వరకు శ్రీధర్ బాబు ముందుండి నడిపించారు. కరీంనగర్?తో పోల్చితే పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ మరింత బలంగా ఉంది. ఇక్కడ ఏడుగురు ఎమ్మెల్యేలు ఉండటం కాంగ్రెస్?కి అదనపు బలం. ఈ రెండు పార్లమెంటు స్థానాలలో ఇద్దరు మంత్రులకు ఎంతో కీలకం గా మారింది. కరీంనగర్, పెద్దపల్లి స్థానాలలో కాంగ్రెస్ ఖచ్చితంగా గెలవాలి. ఈ ఎన్నికల ఫలితాల ఆధారంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయి. వీరికి కూడ ఇటూ ప్రభుత్వంలో అటూ పార్టీలో మరింత సముచిత స్థానం ఉంటుంది. దీనితో గెలుపు బాధ్యతలు, ప్రచార బాధ్యతలు అన్ని తామై నిర్వహించారు ఈ ఇద్దరు మంత్రులు. కరీంనగర్?లో ప్రతికూల ఫలితాలు వస్తే ప్రభాకర్ దూకుడుకు కాస్తా చెక్ పడనుంది. అదే విధంగా పెద్దపల్లిలో కూడ కాంగ్రెస్?కి ప్రతికూల ఫలితం వస్తే శ్రీధర్ బాబు కూడా రెండు అడుగులు వెనక్కి వేయాల్సిన పరిస్థితి ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మొత్తానికి ఇద్దరు మంత్రులకి ఈ పార్లమెంటు ఎన్నికలు ఒక అగ్ని పరీక్షగా మారింది. ఏలాంటి ఫలితం వస్తుందో తెలియాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడుగా మొఖ్బర్


**టి మీడియా, మే 20,ఇరాన్:**



తాత్కాలిక అధ్యక్షుడిగా మొహమ్మద్ మొఖ్బర్ నియమితులయ్యారు. ఆదివారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతి చెందడంతో ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా ఉన్న మొఖ్బర్‌కు అలీ ఖమేనీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రైసీ మృతికి సంతాప సందేశంలో మోఖ్బర్ నియామకాన్ని ప్రకటించారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం సిట్టింగ్ ప్రెసిడెంట్ మరణం తర్వాత మొదటి వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మొఖ్బర్(69)కు అవకాశం దక్కింది. తాత్కాలిక హెూదాలో ఈ అధ్యక్ష పదవిని చేపట్టారు. మరో 50 రోజుల్లో శాశ్వత అధ్యక్షుడి నియామకం జరుగుతుంది. మొఖ్బర్ గతంలో సెటాడ్ అనే శక్తివంతమైన ప్రభుత్వ యాజమాన్యంలోని ఫౌండేషన్‌కు నాయకత్వం వహించారు. అంతర్జాతీయ చట్టం మరియు నిర్వహణలో అధునాతన డిగ్రీలను కలిగి ఉన్నారు.

## నలుగురు ఐసిస్ ఉగ్రవాదుల అరెస్ట్..

**టి మీడియా, మే 20,అహ్మదాబాద్:**




అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నలుగురు ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) సోమవారం అరెస్టు చేసింది. కేంద్ర నిఘా వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. టెర్రరిస్టులందరూ శ్రీలంకకు చెందిన వారేనని ఏటీఎస్ అధికారులు తెలిపారు. వారు అహ్మదాబాద్ ఎందుకు వచ్చారు, వారి ఉద్దేశం ఏంటి అనే విషయాలపై దర్యాప్తు ప్రారంభించారు. వారిని ఓ రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్టు తెలుస్తోంది. పూర్తి వివరాలను అధికారులు వెల్లడించలేదు. అయితే వారు శ్రీలంక నుంచి చెన్నయ్ మీదుగా అహ్మదాబాద్ వచ్చినట్టు సమాచారం. దేశంలో భారీ దాడి చేయడానికి కుట్రపన్నినట్టు కూడా తెలుస్తోంది. ఈ నెల 6వ తేదీన అహ్మదాబాద్‌లోని 36 పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు పట్టుపడటం కలకలం రేపుతోంది.

# మున్సిపాలిటీలోఅవిశ్వాస సెగలు

- చైర్మన్ పదవికి తప్పని గండం..






**టి మీడియా, మే 20,జడ్చర్ల :**
పార్లమెంటు ఎన్నికల పోలింగ్ అలా ముగిసిందో లేదో ఇలా పాలమూరులో పాలిటిక్స్ మళ్ళీ హిటెక్కిస్తున్నాయి. ఎంపి ఎన్నికల షెడ్యుల్ ముందు వరకు రచ్చ లేపిన స్థానిక సంస్థల్లో అవిశ్వాస సెగలు మళ్ళీ మొదలయ్యాయి. జడ్చర్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం తీర్మానం గుబులు పుట్టిస్తోంది. సొంత పార్టీకి చెందిన చైర్ పర్సన్?ను గద్దె దింపాలని కౌన్సిలర్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే కలెక్టర్?ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసారు. చైర్మన్?తో పాటే వైస్ చైర్మన్?పై కూడా అవిశ్వాసం తీర్మానం పెట్టాలని భావించినా అనివార్య కారణాల దృష్ట్యా ఉపసంహరించుకున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఇద్దరు మహిళలే ఉండడంతో ప్రోటోకాల్?కే పరిమితం అవుతున్నారని అసంతృప్త కౌన్సిలర్ల చెబుతున్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆలస్యం, ప్రజా సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో మెజార్టీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలోనే అవిశ్వాసానికి సంబంధించిన ఒక అడుగు ముందుకు పడే అవకాశం ఉంది. జడ్చర్ల మున్సిపాలిటీ లో మొత్తం 27 మంది కౌనిలర్లు ఉన్నారు. మొదట్లో బీఆర్ఎస్?కు 23మంది కౌన్సిలర్లు ఉండగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారిన నేపథ్యంలో ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇప్పటికీ మెజారిటీ కౌన్సిలర్ల మద్దతు బీఆర్ఎస్ పార్టీకేఉంది. ఇటీవలే సమావేశమైన 19మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికే మొగ్గు చూపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్?ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చే యోచనలో ఉన్నా మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనుమతి కోసం అసంతృప్త కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందే ఈ అంశం తెరపైకి వచ్చినప్పటికి నాడు లక్ష్మారెడ్డి ఒప్పుకోలేదని తెలిసింది. అయితే పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో మరోమారు అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చారు కౌన్సిలర్లు. ప్రస్తుతం లక్ష్మారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసమే తీర్మానాన్ని పెండింగ్?లో పెట్టారని పార్టీ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత తీసుకొని చైర్మన్?ని మారుస్తామని అసంతృప్త కౌన్సిలర్లు చెబుతున్నారు.

# మానసిక స్థితి సరిగా లేదని..


- అమ్మానాన్నలే హంతకులయ్యారు



**టీ మీడియా, మే 20, రాజన్న సిరిసిల్ల :**
అల్లారుముద్దుగా పెంచిన అమ్మానాన్నలే కుమార్తెను హతమార్చారు. మానసిక స్థితి సరిగా లేదని ఆస్పత్రులు, దేవాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఆవేదన చెందిన తల్లిదండ్రులు 13 నెలల మనవడికి తల్లిని దూరం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం%8?% తంగళ్లపల్లి మండలం నేరెల్ల గ్రామానికి చెందిన చెప్యాల నర్సయ్య-ఎల్లవ్వ దంపతుల పెద్ద కుమార్తె ప్రియాంక(25) గత ఏడు సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. ఆమెను ఆస్పత్రులు, దేవాలయాల వద్దకు తీసుకెళ్తూ చాలా డబ్బు ఖర్చు చేశారు. కొంతవరకు వ్యాధి నయం కావడంతో 2020లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని దర్గాపల్లికి చెందిన పృథ్వీతో వివాహం చేశారు. వారు కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీలో ఉంటున్నారు. వీరికి 13 నెలల కుమారుడు ఉన్నాడు. నెల రోజులుగా ప్రియాంక మునుపటి లాగే మానసిక వ్యాధితో బాధపడుతూ అందరిని ఇబ్బంది పెడుతోంది. చుట్టుపక్కల వారిని దూషించడం, గొడవలు పెట్టుకోవడంతో భర్త.. ఆమె తల్లిదండ్రులకు తెలియజేశాడు. వారు బుగ్గరాజేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకెళ్లి అక్కడ మూడు రోజులు ఉంచారు. నయం కాకపోవడంతోపాటు ఆమె ప్రవర్తనను చూసి తల్లిదండ్రులు విసిగిపోయారు. నేరెల్లకు తీసుకొచ్చి ఈ నెల 14న రాత్రి ఆమె ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో నూలు దారం గొంతుకు బిగించి హత్య చేశారు. 15న అత్తగారి గ్రామం దర్గాపల్లికి తీసుకెళ్లి చేతబడి వల్ల మరణించిందని చెప్పి నమ్మించి అంత్యక్రియలు నిర్వహించారు. దీనిపై నేరెల్ల గ్రామస్థులకు అనుమానం రావడంతో డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేయగా తల్లిదండ్రులే హత్య చేసినట్లు తేలడంతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు నుంచి ఫిర్యాదు తీసుకొని వారిని ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప

**టీ మీడియా, మే 20,రాజన్న సిరిసిల్ల :**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జోగినపల్లి భాస్కర్ రావు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. జిల్లాలోని గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ సుమారు నాలుగున్నర లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ బిల్లు కోసం నాలుగు నెలలుగా తిప్పుతూ, చీఫ్ ప్లానింగ్ అధికారికి పంపించడం కోసం ఎనిమిది వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీనితో వెంకటేష్ ఏసీబీని ఆశ్రయించినట్లు ఏసీబీ డీఎస్పీ వివి రమణమూర్తి తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం వల వేయడంతో సోమవారం రూ. 7 వేలు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా భాస్కర్ రావు ను పట్టుకున్నారు. భాస్కర్ రావును అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు డీఎస్పి తెలిపారు.

## గాలివాన, బీభత్సం



**టీ మీడియా, మే 20, అచ్చంపేట :**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం లో సోమవారం మధ్యాహ్నం దాదాపు మూడు గంటల సమయంలో బలమైన ఈదురు గాలులు, వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయి. అచ్చంపేట పట్టణంలో ఐనోల్ గ్రామానికి సరఫరా చేసే 33 కెవి రెండు స్తంభాలు పూర్తిగా విరిగిపోగా, లక్ష్మాపూర్, అమ్రాబాద్ మండలానికి సరఫరా చేసే 5 విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలోని పాల శీతల కేంద్రంలో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని అచ్చంపేట విద్యుత్ శాఖ ఏఈ ఆంజనేయులు తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా, పలు కాలనీలలో డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు తో కలిసిన వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండడంతో పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## ఏసీబీ చిక్కిన పంచాయితీ కార్యదర్శి, బిల్ కలెక్టర్

**టీ మీడియా, మే 20,శంషాబాద్ :**




శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామపంచాయతీలో నేడు ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడులలో లంచం తీసుకుంటు ఇద్దరు చిక్కారు.. ఒక వ్యక్తి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటుండగా నానాజీపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, బిల్ కలెక్టర్ బాల్ రాజ్ లు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు.. వీరిద్దరిపై కేసు నమోదు చేసి ఉన్నతాధికారులు సమాచారం అందజేశారు..

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**టీ మీడియా, మే20, మహానంది:**



పశువులకు గొంతు వాపు వ్యాధి రాకుండా నిరోధక టీకాలు వేస్తున్నట్లు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కె. సులోచన అన్నారు. సోమవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో పశు వులకు గొంతు వాపు నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశు వైద్యశాల ద్వారా గొంతు వాపు నిరోధక టీకాలు, నల్ల జాతీయ పశువులకు,ఆవులకు, కోడె దూడలకు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకునికి మాజీ మంత్రి పరామర్శ


**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**



రైతు అధ్యక్షులు చీర్ల.శాంతన్న మర్రికుంట 9వ వార్డు ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ చికిత్స పొందారు. విశ్రాంతి తీసుకుంటున్న శాంతన్న ఇంటికి మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 9వార్డు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ గౌడ్ ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరమార్శించించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, దేవర్ల.నరసింహ,మాధవ్ రెడ్డి , జాత్రునాయక్ మర్రికుంట.శ్రీను, గోవర్ధన్ సాగర్, బాలకృష్ణ, చిట్యాల.రాము,బాబు నాయక్,చందు నాయక్ తదితరులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా మిత్రులు

**టీ మీడియా, మే 20,పెద్దపల్లి బ్యూరో :**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదం లో ఉప్పల దేవేందర్( 34 )మరణించగా తన టెన్త్ క్లాస్ 2006 బ్యాచ్ మెట్స్ తన కుటుంబానికి 12000 ఆర్థిక సహాయం తన భార్య కవితకు అంద ఈ కార్యక్రమంలో జక్కె విష్ణువర్ధన్ గౌడ్ ప్రవీన్ రాజు రమేష్ నరేష్ శిరీష పాల్గొనడం జరిగింది.

## ఘనంగా స్వామి అమ్మవార్ల పల్లకి సేవ

**టీ మీడియా, మే20, మహానంది:**



మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి ఆలయ వేదపండితులు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మంటపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలకు వేదపండితులు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పల్లకిపై ఆలయం పురవీధుల గుండా పల్లకిసేవను నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## మహానందిలో పోటెత్తిన భక్తులు

**టీ మీడియా, మే20, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం భక్తులు పోటెత్తారు. వరుసగా సెలవు దినాలు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# అల్లర్లపై డీజీపీకి సిట్ నివేదిక

- మరికొందరిపై కేసులు!



**టి మీడియా, మే 20,అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై సిట్ తన ప్రాథమిక నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందించింది. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో రెండు రోజులు పర్యటించిన సిట్ సభ్యులు.. పూర్తిస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ సోమవారం డీజీపీకి అందజేశారు. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో మొత్తం 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు సిట్ అధికారులు గుర్తించారు. కాగా.. డీజీపీ ఎన్నికల హింసకు సంబంధించిన ఈ నివేదికను సీఈసీకి, ఎన్నికల సంఘం సీఈఓకి అందజేయనున్నారుకొన్ని ఎఫ్ఐ ఆర్ లలో అదనపు సెక్షన్లు చేర్చాలని సిట్ బృందం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరికొందరిపై కేసులు నమోదు చేయాలని సిట్ బృందం సూచించినట్లు సమాచారం.. కొందరు అధికారులు, నాయకుల పాత్రపై పక్కా ఆధారాలు సేకరించి.. పూర్తి సమాచారాన్ని అందించినట్లు తెలుస్తోంది. అయితే.. కొందరు అధికారులు హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసి కూడా ఆలస్యంగా వెళ్లారని.. స్థానిక రాజకీయ నేతలతో వారంతా మిలాఖత్ అయ్యారని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం...ఎన్నికల హింసపై ఆయా ప్రాంతాల్లోని అధికారులతో కూడా సిట్ బృందం భేటీ అయింది.. అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిందెవరు? నిందితులందరినీ అరెస్ట్ చేశారా? లేదా? ఆ రోజు డ్యూటీలో ఉన్న పోలీసులనూ ప్రశ్నించింది సిట్ టీమ్. ఇక సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్‌ను వైసీపీ నేతల బృందం కలిసింది. ఈ బృందంలో జోగిరమేష్, అంబటి, పేర్నినాని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మల్లాది విష్ణు ఉన్నారు. ఏపీలో జరిగిన అల్లర్లపై సిట్ చీఫ్‌కు వైసీపీ బృందం ఫిర్యాదు చేసింది. ఇదిలాఉంటే.. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సస్పెండయిన అధికారుల స్థానంలో కొత్తవారిని నియమించారు. ఐదుగురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలను నియమించినట్లు పోలీస్ శాఖ వెల్లడించింది.

## కంటికి రెప్పలా చూసుకుంటా

- భాజపా పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్



**టీ మీడియా, మే 20,గోదావరిఖని ప్రతినిధి:**
భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈనెల 13న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైతే భాజపా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని ఆదరించి హక్కున చేర్చుకుంటానన్నారు. ఎన్ టి పి సి టౌన్షిప్ లోని పెద్దపల్లి పార్లమెంట్ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఇంటి ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాజపా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, కాలుకు ముళ్ళు అంటకుండా చూసుకునే పూర్తి బాధ్యత నాదేనన్నారు. భాజపా అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామి గా అభివృద్ధి చేపట్టవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణ రైతులందరికీ అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం రైతులు పండించిన పంట వడ్లు కొనకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో వడ్లు పూర్తిస్థాయిలో తడిసి పోవడంతో ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తానని, నష్టపరిహారం, మద్దతు ధర ఇప్పిస్తామని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు బల్మూరి వనిత, అమరేందర్ రావు,భాజపా దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాజీపేట శివాజీ, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్, బందారు కనకయ్య, కమలాకర్ నాగరాజు,రమేష్, శ్రావణ్ కుమార్, మిట్టపల్లి సతీష్, గాండ్ల స్వరూప, నవీన్ గౌడ్ భూమయ్య, శ్రీనివాస్, బాణాల స్వామి, కొమ్ము గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు



**టీ మీడియా, మే 20, భువనగిరి :**
ఎం.ఎల్.సి. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే సెక్టార్ ఆఫీసర్లకు, టీములకు సూచించారు. సోమవారం నాడు కలెక్టరేటు మీటింగ్ హాలులో వరంగల్ -ఖమ్మం %-% నల్లగొండ పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక సందర్భంగా సెక్టార్ ఆఫీసర్లకు, ఎఫ్.ఎస్.టీ, స్పెషల్ వీడియో టీమ్స్, ఎంసిసి, టీములకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27 వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది స్త్రీలు, 12421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మొత్తం 12 మంది సెక్టార్ ఆఫీసర్స్, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 17 స్పెషల్ వీడియో టీములు, 17 ఎం.సి.సి. టీములు పర్యవేక్షిస్తాయని తెలియచేస్తూ ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా సెక్టార్ ఆఫీసర్లు చూడాలని, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్లకు పోల్ స్లిప్స్ పంపిణీ పూర్తి అయ్యేలా చూడాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు పోలింగ్ మెటీరియల్ సకాలంలో వెళ్లేలా, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి పోల్ అయిన మెటీరియల్ రిసెప్షన్ సెంటర్ కు చేరుకునేలా పర్యవేక్షించాలని తెలిపారు.

ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులు నిర్వహిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా, ఉల్లాంఘనలు జరుగకుండా చూడాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలు తెలుపాలని, సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే 4.00 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారందరూ ఓటు వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలపై, బహుమతులు, కానుకలు, నగదు, మద్యం పంపిణీపై నిఘా టీములు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రజాప్రాతినిథ్య చట్టం 1951 లోని అన్ని నిబంధనలను పాటించాలని తెలిపారు. ఎం.ఎల్.సి. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 52 మంది పోటీ చేస్తున్న ఈ ఎన్నికలో జంబో బ్యాలెట్ బాక్సు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి , హరినాథ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ పాల్గొన్నారు.

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్




**టీ మీడియా, మే 20.బొల్లారం:**
మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గర కైఫ్ అన్సరీ, ఇన్ఫాన్ అన్సరీ అనే ఇద్దరు డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... డ్రైవర్స్ కైఫ్ అన్సరీ, ఇన్ఫాన్ అన్సరీ, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరు డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, డ్రైవర్స్ ఇద్దరికీ వేత్తనం 70/- వేల రూపాయలు ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎండి కైఫ్ అన్సరీ, ఇన్ఫాన్ అన్సరీ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఒక్కొక్కరికి 35000/-రూపాయలు రాగా ఇద్దరికి కలిపి మొత్తం 70/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్స్ యండి. కైఫ్ అన్సరీ, ఇన్ఫన్ అన్సరి, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మలో పాల్గొన్న చిన్నారెడ్డి

**టీ మీడియా, మే 20, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశ దినకర్మ లో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి .బండారు రాధాకృష్ణ వారి దశ దిన కర్మ లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు అర్పించడం జరిగింది. చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులను మాట్లాడి పరామర్శించడం జరిగింది. వారికి భరోసా కల్పించి మీ కుటుంబానికి మేము ఎల్లపుడు అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, చెన్నరాములు, రాగి వేణు, పరుశు రామ్, పెబ్బేరు మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, దాసరాజుల భాస్కర్, జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు..

- ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య.

**టీ మీడియా,మే 20, పెద్దపల్లి:**



రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు ముస్త్యా ల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. సోమవారం ముస్త్యా ల వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు ఆమె వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చేద్దాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే రైతుల ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి పంపించాలని లావణ్య అన్నారు.

## కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తాము

- కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్

**టీ మీడియా,మే 20,గోదావరిఖని :**



రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్ లోని ప్రధాన నాళాలను డివిజన్ కార్పొరేటర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు రజిత రవీందర్ లు స్థానిక ప్రజలతో కలిసి సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు రజిత రవీందర్ లు మాట్లాడుతూ... గతంలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో,వర్షాకాలం రాకముందు ఈ సిల్ట్ తొలగించే కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసేది కానీ ఈ సారి మాత్రం గత 4 నెలలుగా కమీషనర్ ని కలిసి కార్పొరేటర్ లెటర్ లు ఇచ్చిన స్వయంగా కలిసి సమస్యను వివరించి త్వరగా తియించాలని వచ్చే వర్షాకాలం లో వర్షపు నీరు ఇండ్ల లోకి వస్తాయని కమిషనర్ ని కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ కోరినా కూడా ఇప్పటి వరకు డ్రైనేజీ కాలువలను తీయడం లేదు. అని అసలు కమిషనర్, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ ప్రధాన కాలువలు మొత్తం చెత్త మరియు సిల్ట్ తో నిండి దుర్వాసన వస్తుంది స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల తో వాసనతో అనారోగ్యాల పాలు అయ్యి డెంగ్యూ లాంటి విష జ్వరాలు వస్తున్నాయి అని కమిషనర్ కు చెప్పిన కూడా ఈ కాలువలలోని సిల్ట్ తియించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి కమిషనర్ తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వీరి వెంట సంధవేణ కుమార్,రావుల మల్లయ్య,మెరుగు లింగయ్య,క్రాంతి,కార్తీక్, పిట్టల సురేష్,మల్లయ్య, నెల్లి వంశి,ఆకుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగలు పంపిణీకి సిద్ధం

- 350 క్వింటాళ్ల జిలుగలు మంజూరు
- మండల వ్యవసాయ శాఖ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి



**టీ మీడియా, మే20, మహానంది:**
రైతులకు జీలుగలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..మహానంది మండలానికి 350 క్వింటాళ్ల జిలుగులు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేయడానికి మంజూరు అయ్యాయని, జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా, ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వ్యవసాయ శాఖ రైతుల అవసరాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఉపయోగించే జీలగలు, పిల్లి పెసర కోసం, ఉన్నత స్థాయి అధికారులకు, ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇందులో భాగంగానే 450 క్వింటాళ్ల జిలుగలు అవసరమని, ప్రతిపాదనలు పంపగా 350 క్వింటాళ్లు మంజూరు అయ్యాయని, మిగతా 100 క్వింటాళ్లు కూడా త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులందరూ సబ్సిడీ రూపంలో అందిస్తున్న,ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లి పెసర మంజూరుకు సంబంధించి, ఎలాంటి అనుమతులు రాలేదని, వస్తే వాటిని కూడా రైతులకు సబ్సిడీ రూపంలో అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో జిలుగులు కావాల్సిన రైతులు, తమ ఆధార్ కార్డు, పాసు పుస్తకం తీసుకువెళ్లి, సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బందికి సూపించి, పేర్లు నమోదు చేయించుకుని, అందుకు అవసరమైన పైకాన్ని చెల్లిస్తే, జిలుగలు వెంటనే పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎకరాకు 10 కేజీల చొప్పున 5 ఎకరాల వరకు 50 కేజీలు జిలుగులు, పిల్లి పెసర అందించనున్నట్లు తెలిపారు. ఒక రైతుకు ఐదు ఎకరాలకు మించి ఎంత ఉన్నా, 50 కేజీలు మాత్రమే ఆన్లైన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

